


శనివారం | 7 | జూన్ | 2025 ◆ పేజీలు : 8


# జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు చట్ట వ్యతిరేక కార్యాకాలాపాల కట్టడి

- బక్రీద్ పర్వదినాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక బక్రీద్ పండుగ పర్వదినాలను కులమతాలకు అతితంగా సోదర భావంతో పరస్పరం మతాలను

మిగతా 2 లో...




- 47వ పుట్టినరోజు సందర్భంగా థాలసీమియా రోగులకు రక్తదాన శిబిరం
- పుట్టినరోజు పిలుపుతో వందలాదిమంది రక్తం ఇవ్వడం గర్వకారణం
- చిన్నారుల కళ్ళల్లో ఆనందాన్ని చూడటమే లక్ష్యం
- నిరుద్యోగులకు ఉపాధి కల్పించే మహనీయుడు
- మార్కెటింగ్ విభాగానికి చాణక్యుడు
- సేవాగుణంలో అగ్రగణ్యుడు

2 లో..

## బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి

ఖమ్మం జిల్లా పరిధిలోని వివిధ రకాల అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ రంగాన్ని ఎంచుకొని బాలాజీ రియల్ ఎస్టేట్స్ సంస్థ ను స్థాపించి ఇంతింతై వటుడింతై లాగా అతి తక్కువ రేట్లతోనే వినియోగదారులు ఆశించిన స్థాయిలోనే సొంత ఇంటి కలకు కానీ, స్థిరాస్తి పెట్టుబడులకు గాని అనువైన రేట్లతో అందించి ఎందరికో లక్షాధికారి అయ్యే మార్గాన్ని చూపిస్తూ నిరుద్యోగులకు కూడా మార్కెటింగ్ రంగాన్ని పరిచయం చేసి వారికి వారి కుటుంబాలకు చేయూతనిచ్చాన మహారాజు... ఎన్నో ఒడిదుడుకులు, ఎత్తు పల్లాలను చవి చూస్తూ .. చిరునవ్వుతో స్వాగతిస్తూ మంచి గుర్తింపు పొందిన సంస్థగా శ్రీ బాలాజీ ఎస్టేట్ ను అభివృద్ధి చేసిన ఘనుడు వత్సవాయి రవి.

◆ ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి



# ఎంపీ వద్దిరాజు బక్రీద్ సందర్భంగా ముస్లిం సమాజానికి శుభాకాంక్షలు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక బక్రీద్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని,ఈ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఘనంగా జరుపుకుంటుందని,ఈ మాసంలో పవిత్ర హజ్ యాత్ర కొనసాగుతుందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి నాడు,నేడు, ఏనాడైనా ఆచరణీయం,అనుసరణీయం అని...ప్రేమ,శాంతి,సహనం,దయ,కరుణ, సత్యం గురించి ఉద్భోదించారని చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని, మైనారిటీల సంక్షేమం,అభ్యున్నతికి కృషి చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ప్రార్థనా స్థలాల మరమ్మతులు, ఆధునీకరణకునిధులు అందించారని,పేద కుటుంబాలకు నూతన వస్త్రాలు బహుకరించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ముస్లిం మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా

మిగతా 2 లో...

# త్యాగానికి ప్రతీక బక్రీద్ - మాజీ ఎంపీ నామ





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** భక్తి భావం, త్యాగం, సహనం వంటి మానవ విలువలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదరులకు బీఆర్ ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ ప్రజల్లో దయ, కరుణ, సేవా గుణాలను పెంపొందించాలని సందేశం ఇస్తుందన్నారు. ఈ పర్వదినం మానవత్వం, సమానత్వం, దాతృత్వం వంటి విశిష్టతలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిర్వర్తించాలని, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బక్రీద్ సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సమాజంలో శాంతి, సేవాభావం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని నామ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి... ఎమ్మెల్యే రాగమయి.

- బడిబాటలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**సత్తుపల్లి జూన్ 6 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామంలో శుక్రవారం నుంచి ఈనెల 19 వరకు జరిగే బడిబాట కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రుద్రాక్ష పల్లి, కొమ్ముగూడెం, బంగ్లా బజార్, బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని, మధ్యాహ్న భోజనం, ఉచితంగా దుస్తులు, క్వాలిఫైడ్ టీచర్స్, పాఠ్యపుస్తకాలు తోటి మంచి చదువు నేర్పిస్తున్నదని,

మిగతా 2 లో...

## ఎంపీ వద్దిరాజు బక్రీద్ సందర్భంగా ముస్లిం సమాజానికి శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి...)

తీర్చిదిద్దేందుకు గాను పెద్ద ఎత్తున గురుకులాలను నెలకొల్పారన్నారు. బాల్య వివాహాలను అరికట్టడానికి, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాధీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి 1,00,116 రూపాయల చొప్పున సాయమందించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించే యువతకు 20 లక్షల చొప్పున ఉచితంగా అందజేశారన్నారు.ఈ పర్వదినం సందర్భంగా తెలంగాణ ముస్లిం సమాజానికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి...

(మొదటి పేజీ తరువాయి...)

గ్రామంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు ఆడుకునేందుకు విశాలమైన ప్రాంగణం అన్ని సౌకర్యాలు ఉంటున్నాయి కాబట్టి, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. రిజల్ట్స్ కూడా ప్రభుత్వ పాఠశాలలో వందకు వంద శాతం వస్తున్నాయని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు నవీన్, సత్యవతి,సంధ్యారాణి, సృజన, వినీత, కుమారి, నరసింహారావు, శ్రీనివాసరావు,మౌనిక, మధుసూదన్ రాజు, చిన్నారులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు చట్ట వ్యతిరేక కార్యాకలాపాల కట్టడి

(మొదటి పేజీ తరువాయి...)

గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ, విధ్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘనటలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్ధన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు, పోలీసుల పర్యవేక్షణ, నిఘా వ్యవస్థను అప్రమత్తం చేశామని, అదేవిధంగా మసీదు, దేవాలయం,చర్చి ల వద్ద సీసీ కెమెరాలు పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పశువులు అక్రమ రవాణా నివారించడానికి, చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్ట్ పాయింట్స్ లు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగా దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు వుంటాయని అన్నారు.మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, తదితర సామజిక మాద్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే..జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100ను, స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి హింసకు తావులేకుండా పోలీసు అధికారులు తీసుకునే చర్యలకు పూర్తి సహాయ సహకారం అందిస్తారని అకాంక్షించారు.ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోడ్ల మీద ట్రాఫిక్ జామ్ లు ఏర్పడకుండా, ఇతర సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.




## రియల్ ఎస్టేట్ రంగంలో... రారాజు సేవా దృక్పథంలో... మహారాజు

- 47వ పుట్టినరోజు సందర్భంగా థాలసీమియా రోగులకు రక్తదాన శిబిరం
- పుట్టినరోజు పిలుపుతో వందలాదిమంది రక్తం ఇవ్వడం గర్వకారణం
- చిన్నారుల కళ్ళల్లో ఆనందాన్ని చూడటమే లక్ష్యం
- నిరుద్యోగులకు ఉపాధి కల్పించే మహనీయుడు
- మార్కెటింగ్ విభాగానికి చాణక్యుడు
- సేవాగుణంలో అగ్రగణ్యుడు

### బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి

**ఖమ్మం జిల్లా పరిధిలోని వివిధ రకాల అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ రంగాన్ని ఎంచుకొని బాలాజీ రియల్ ఎస్టేట్స్ సంస్థ ను స్థాపించి ఇంతింతై వటుడింతై లాగా అతి తక్కువ రేట్లతోనే వినియోగదారులు ఆశించిన స్థాయిలోనే సొంత ఇంటి కలకు కానీ, స్థిరాస్తి పెట్టుబడులకు గాని అనువైన రేట్లతో అందించి ఎందరికో లక్షాధికారి అయ్యే మార్గాన్ని చూపిస్తూ నిరుద్యోగులకు కూడా మార్కెటింగ్ రంగాన్ని పరిచయం చేసి వారికి వారి కుటుంబాలకు చేయూతనిచ్చాన మహారాజు... ఎన్నో ఒడిదుడుకులు, ఎత్తు పల్లాలను చవి చూస్తూ .. చిరునవ్వుతో స్వాగతిస్తూ మంచి గుర్తింపు పొందిన సంస్థగా శ్రీ బాలాజీ ఎస్టేట్ ను అభివృద్ధి చేసిన ఘనుడు వత్సవాయి రవి.**

◆ ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి



ఖమ్మం జిల్లా పరిధిలోని కొణిజర్ల మండలం కొండ వనమాల గ్రామంలో వెంకయ్య సీతారావమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెల తర్వాత మూడో సంతానంగా వత్సవాయి రవి జన్మించారు. ఐదవ తరగతి వరకు స్వగ్రామంలో చదివి ఆ తర్వాత సాంఘిక సంక్షేమ పాఠశాలలో తన విద్యాభ్యాసాన్ని, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీని పూర్తి చేశారు. చిన్నతనం నుండే తన యొక్క వ్యాపార సూత్రాలను స్వయంగా ఎదుగుట గురించి ఆలోచిస్తూ భార్య రేణుక తో వివాహం అనంతరం స్థిరాస్థి రంగంలో ఉన్నత విలువైన మెలకువలతో 2013లో కుమార్తె లోహిత జన్మదినం సందర్భంగా ఖమ్మం జిల్లా పరిధిలోని వివిధ రకాల అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ రంగాన్ని ఎంచుకొని బాలాజీ రియల్ ఎస్టేట్స్ సంస్థ ను స్థాపించి ఇంతింతై వటుడింతై లాగా అతి తక్కువ రేట్లతోనే వినియోగదారులు ఆశించిన స్థాయిలోనే సొంత ఇంటి కలకు కానీ, స్థిరాస్తి పెట్టుబడులకు గాని అనువైన రేట్లతో అందించి ఎందరికో లక్షాధికారి అయ్యే మార్గాన్ని చూపిస్తూ నిరుద్యోగులకు కూడా మార్కెటింగ్ రంగాన్ని పరిచయం చేసి వారికి వారి కుటుంబాలకు చేయూతనిచ్చాన మహారాజు అలా ఎన్నో ఒడిదుడుకులు, ఎత్తు పల్లాలను చవి చూస్తూ ఒడిదుడుకులను చిరునవ్వుతో స్వాగతిస్తూ మంచి గుర్తింపు పొందిన సంస్థగా శ్రీ బాలాజీ ఎస్టేట్ ను అభివృద్ధి చేసిన ఘనుడు వత్సవాయి రవి.

ప్రస్తుతం ఈ సంస్థలో ప్రత్యక్షంగా మూడువేల మంది పరోక్షంగా నాలుగు వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి. చదువు ఉన్నా లేకపోయినా మార్కెట్ రంగంలో అనుభవం లేకపోయినా తన వద్దకు వచ్చిన వ్యక్తులకు మార్కెట్ రంగంలో ఓనమాలు నేర్పి మార్కెట్ రంగాన్ని పరిచయం చేశారు. అలా చేసిన కొందరు మార్కెటింగ్ రంగంలో లో తమ ప్రతిభను చూపిస్తూ ఉపాధిని పొందుతున్నారు. సంస్థ లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రతి నెల ఆహారపు భద్రత కిట్లు పంపిణీ చేస్తూ వారి దాతృత్వాన్ని చాటుకుంటున్నారు.

ఇదే క్రమంలో బాలాజీ ఎస్టేట్ 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం జిల్లా చుట్టుపక్కల పరిధిలో ఉన్న కొత్తగూడెం సూర్యాపేట కోదాడ వంటి పట్టణాలలో తమ సంస్థ సేవలను విస్తరించి రియల్ ఎస్టేట్ రంగానికి ఉన్నత సేవలను అందిస్తున్నారు.

ప్రభుత్వ పరిధిలో ఉన్న అన్ని అనుమతులు పొందిన తర్వాత మాత్రమే వినియోగదారులకు తమ సంస్థ నుంచి ప్లాట్ అమ్మకాలు జరిపి తక్షణమే రిజిస్ట్రేషన్ చేయడం వీరి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు .

పెట్టుబడి రంగంలో దీర్ఘకాల ఆదాయానికి అవసరమైన శ్రీ గంధం చెట్ల పెంపకానికి కూడా ప్రోత్సహించి వినియోగదారులను మరింత కోటీశ్వరులుగా చేయడానికి సకల ప్రోత్సాహకాలు అందిస్తున్నారు.

ప్రతి వార్షికోత్సవ సందర్భంగా కూతురు లోహిత జన్మదిన వేడుకలు చేస్తూ ఎందరో పేద ప్రజలకు భోజన ఏర్పాట్లును చేసి సమస్త ప్రగతిని ప్రజల ముందు ఉంచుతున్నారు

ఈ క్రమంలో 47వ పుట్టినరోజు జరుపుకుంటున్న శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి మాట్లాడుతూ ఇంతకుముందు జరుపుకున్న పుట్టినరోజుల్లోకెల్లా ఈరోజు జరుపుకుంటున్న పుట్టినరోజు నాకు ఒక మధురమైన జ్ఞాపకార్థంగా నిలిచిపోతుంది. నేను ఒక్క పిలుపు మేరకు పిలవగానే వచ్చిన శ్రీ బాలాజీ ఎస్టేట్ మార్కెటింగ్ సిబ్బంది ఉద్యోగులు అభిమానులు వందలాదిగా తరలివచ్చి తల సేమియా తో బాధపడుతున్న పిల్లలకు రక్తదానం చేసినందుకు నేను ఎంతో గర్వపడుతున్నాను. అంతేకాకుండా తల సేమియా పిల్లలకు రక్తం ఎక్కించడంతోపాటు మందుల నిమిత్తం రెండు లక్షల రూపాయలను విరాళంగా చెక్కు రూపంలో ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా కృతజ్ఞతలు, అభినందనలు అన్నారు. అనంతరం శ్రీ బాలాజీ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రేణుక రవి, కొనిజర్ల మాజీ ఎంపీపీ గోస్ మధు, ప్రధాన కార్యాలయం ఇంచార్జ్ పోగుల రవికుమార్, సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అనిత, రవి కుమార్, డాక్టర్ నారాయణ మూర్తి కార్యాలయం సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది,సంకల్ప ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుళ్ళారా రండీ... సర్కార్ స్కూల్ లో చేరండి

- ప్రభుత్వ బడికి పంపించండి
- మెరుగైనా విద్యను అందిస్తాం
- జీళ్ళచెరువులో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట




**పాలేరు జూన్ 6 ప్రజా జ్యోతి** విద్యార్థుళ్ళారా రండీ. ప్రభుత్వ పాఠశాలలో చేరండి అంటూ ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. జూన్ 6నుంచి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం కూసుమంచి మండలం జీళ్ళచెరువు ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో జీళ్ళచెరువు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులతో కలిసి మోకులగుంజ బజార్, బొడ్రాయి బజార్ లో, చిన్న స్కూల్ ఏరియా లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించాలని కోరారు. ఈ సందర్భంగా హైస్కూల్, చిన్న స్కూల్ ప్రధానోపాధ్యాయులు తుమ్మాశ్రీనివాస్, హరిలాల్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు మనవి చేస్తున్నా. మీ పిల్లలను ప్రభుత్వ పాఠ శాలలో చేర్పించండి. మీ పిల్లల భవి ష్యత్ కు పూర్తి హామి ఇస్తాం.అర్హత కల్గి న ఉపాధ్యాయులు. నాణ్యమైన విద్యా బోధన..క్రమశిక్షణ. క్రీడా స్ఫూర్తి. అన్ని సౌకర్యాలు కల్గిన ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థులందరు చేరాలని కోరారు. ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులతో విద్యాబోధన కల్గి ఉందని, మంచి ఫలితాలు వస్తు న్నాయని ప్రధానోపాధ్యాయులు తెలి పారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాలుగా ప్రయోజనాలు ఉన్నాయని, నాణ్యమైన ఉచిత విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యా ర్థులు, వారి తల్లి దండ్రులు ఆలోచించాలని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అం జయ్య, స్కూల్ ఎస్ఎంసీ మాజీ చైర్మ న్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు యోగా పైన అవగాహన సదస్సు



**పెనుబల్లి, జూన్ 06, (ప్రజాజ్యోతి ):** పెనుబల్లి మండల కేంద్రంలోని మసీదు నందు శుక్రవారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలలో భాగంగా 10వ రోజున పెనుబల్లి ఆయుష్ విభాగం హోమియోపతి డాక్టర్ శ్రీనివాస్ నాయక్, యోగా ఇన్స్పెక్టర్ లు రామకృష్ణ, శిరీష లు ముస్లిం సోదరులకు యోగ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా మాస్టర్ రామకృష్ణ మాట్లాడుతూ యోగా అనేది భారత జీవన విధానంలో ఒక భాగం అని, భారతదేశంలో పుట్టి పెరిగిన ప్రతి వ్యక్తి యోగా సాధన చేయాలని, ముస్లిం సోదరులు నమాజ్ చేసేటప్పుడు అనేక రకాల యోగాసనాలతోటి నమాజ్ చేయడం జరుగుతుందని, నిత్యం యోగా చేయడం వలన ప్రతి మనిషిలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, మన అఖండ భారత దేశాన్ని ఆరోగ్య భారతదేశంగా తీర్చిదిద్దవచ్చునని, ముస్లిం సోదరులందరికీ యోగ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి సిబ్బంది, ఆయుర్వేద సిబ్బంది అనేక మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హాయంలోనే సొంతింటి కల నెరవేరుతుంది

- మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు



**నేలకొండపల్లి, జూన్ 6 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ హాయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు శుక్రవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్నివర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటు పడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాయమాటలతో పబ్బం గడిపిందని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, కాంగ్రెస్ నాయకులు వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, కుక్కల హనుమంతరావు, మోర మల్లయ్య, కడియాల నరేష్, సుభాన్, ఐతనబోయిన శ్రీను, కొండబాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పొంగులేటి ఆర్థిక సహాయం అందజేత



**నేలకొండపల్లి, జూన్ 6 ప్రజా జ్యోతి :** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం ను అందించారు. మండలం లోని గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగారం, మంగాపురం, రాయగూడెం, బుద్దారం, చెరువుమాధారం, బోదులబండ, సుర్దేపల్లి, రాజేశ్వరపురం, నేలకొండపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున 15 బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు మాట్లాడారు..మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్, కుక్కల హనుమంతరావు, వంగవీటి నాగేశ్వరరావు, వెంకన్న, యర్రబోయిన నర్సయ్య, మామిడి సుభద్ర, డి.సత్యనారాయణ, పృధ్వీ, చిట్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక హైదరాబాద్ వాస్తవ్యులు యెనిగళ్ళ నీల కంఠేశ్వరరావు-లక్ష్మీ ప్రసూన ల కుమారుడు మోహన్ చైతన్య వివాహం, ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం వాస్తవ్యులు కుతుంబాక వెంకటరమణ-కవితల కుమార్తె వర్ష తో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వివాహ రిసెప్షన్ శుక్రవారం మియాపూర్‌లోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కుమారుడు బావ దేవభక్తిని నవీన్, నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, దుద్దుకూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, జూన్ 6 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని మండ్రాజుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తొర్తి గురవయ్య సూచించారు. మండలం లోని మండ్రాజుపల్లి లో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహం తో ఉన్నత చదవులు చదవాలని ఆకాంక్షించారు. ఉచితంగా దుస్తులు, పుస్తకాలతో పాటు మధ్యాహ్నం భోజనం ను అందిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన ఉంటుందని అన్నారు. ప్రవేట్ వద్దు...ప్రభుత్వ పాఠశాల ముద్దు అనే నినాదంతో ప్రతీ ఒక్కరూ పాఠశాలలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగులుమీరా, అంగన్వాడీ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుడికి ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు



**పాలేరు జూన్ 6 ప్రజా జ్యోతి** తమతో చదివిన బాల్యమిత్రుడు కష్టాల్లో ఉన్నాడని తెలిసి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు. కూసుమంచి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల 1988 – 89 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన నలగాటి వీరయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు సోషల్ మీడియా వాట్సప్ వేదికగా రూ. 36వేల రూపాయలను సేకరించి అండగా నిలిచారు. ఆసుపత్రికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేశారు. తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమ మిత్రుడికి ఉన్నత వైద్యం అందించాలని త్వరగా కోలుకునేలా చూడాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

- ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి

**కల్లూరు జూన్6(ప్రజా జ్యోతి )** అమ్మ మాట అంగన్వాడి బడిబాట అని ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. కల్లూరు మండల పరిధిలోని హనుమాతండ, గన్యా తండా, చిని యా తండా అంగన్వాడీ కేంద్రాలలో లో నిర్వహించిన అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి మాట్లాడుతూ రెండు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగనవాడి కేంద్రాలకు పంపించాలని అంగన్వాడి బడి ఆటపాటల సిరి అని, అంగన్వాడి ముద్దు ప్రైవేట్ వద్దు అని నినాదాలతో తయారుచేసిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రేమా భాయి, అచ్చమ్మ, లక్ష్మి, ఆయా చిన్ని ఆశా వర్కర్లు జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## నిబద్ధత గల నాయకుడు లాలయ్య



**కారేపల్లి, జూన్ 6, ప్రజా జ్యోతి :** దేశంలో అధికారం కోసం బిజెపి విద్వేష బీజాలు నాటుతుందని సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి సోమయ్య, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు విమర్శించారు. సింగరేణి మండలం మాణిక్యారంలో సిపిఎం నాయకులు అమరజీవి రేపాకుల లాల య్య వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. లాలయ్య స్మారక స్థూపాన్ని పీ.సోమయ్య ఆవిష్కరించగా పార్టీ పతాకాన్ని నున్న నాగేశ్వరరావు ఎగరవేశారు. ఈ సంద ర్భంగా జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ సరిహద్దు వివాదాలు, దేశంలో ప్రజల మధ్య కుల, మత, ప్రాంత, భాష విద్వేషాలను పెంచుతుందన్నారు. దేశాన్ని ఆలీనా దేశ వ్యవస్థనుండి అగ్ర రాజ్యం అమెరికా కు జీ హుజూర్ అనే దశకు తీసుకొచ్చారని విమర్శించారు. ఉగ్రవాదుల ఏరివేతను అర్ధాంతరంగా నిలిపివేయించి దేశ అంతర్గత విషయాల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తల దూర్చిన ప్రధాని మోదీ నోరుమెదపటం లేదన్నారు. దిగుమతి సుంకాలు వేస్తున్న అమెరికాను పల్లెత్తు మాట అనటం లేదన్నారు. దేశాన్ని అమెరికాకు తొత్తుగా మార్చారని విమర్శించారు. రాష్ట్రంలో అధికా రంలో రావడానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి చేతులు ఎత్తివేశారన్నారు. రుణమాఫీ ఆగిందని, రైతు భరోసా నిలిచిపోయిందని మిగతా ఏ పథకాలు అమలు అయ్యే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఆర్భాటంగా పథకాలు ప్రకటించడం తర్వాత నాన్చుడు ధోరణి అవలంబించడం పాలకులకు పరిపాటిగా మారిందని అన్నారు. అమరజీవి రేపాకుల లాలయ్య నిబద్ధతగల నాయకుడని కొనియాడారు నమ్మిన సిపిఐ(ఎం) సిద్ధాంతాన్ని కడవరకు ఆచరించి చూపి, నేటి తరానికి మార్గదర్శకుడుగా నిలిచారన్నారు. మాణిక్యారం ప్రాంతంలో పార్టీ ప్రతిష్టతకు లాలయ్య కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, నాయకులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు వజ్జా మారావు, కొండబోయిన ఉమావతి,పోతర్ల నాగేశ్వరరావు,కల్తీ రామచంద్రయ్య, పండగ కొండయ్య.కరపటి సీతారాములు,ఎండి ఇస్మా యిల్, గుర్రం వెంకటేశ్వర్లు,అజ్మీర శోభన్, యనమనగండ్ల రవిబాబు, సాగ బోయిన ధనమ్మ,రేగళ్ల మంగయ్య,తలారి దేవప్రకాష్, రేపాకుల వీర భద్రం,పాయం వరలక్ష్మి, రేపాకుల లాలయ్య సతీమణి వీరమ్మ, కుమార్తె నవ్య, అల్లుడు నాగేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి 2 ఎస్సైగా కోట కోడెత్రాచు



**కారేపల్లి, జూన్6,ప్రజా జ్యోతి:** కారేపల్లి ఎస్సై 2 గా కె .కోడెత్రాచు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పదవి బాధ్యతలు స్వీకరించారు. నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా బాధ్యతలు చేపట్టి చేసిన కోడెత్రాచు ఎస్సై గా ప్రమోషన్ తో కారేపల్లి పోలీస్ స్టేషన్ కి వచ్చారు. గతంలో కారేపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ బాధ్యత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కారేపల్లి ఎస్సై బైరు గోపిని కలిసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కోడిపందాల స్థావరం పై పోలీసుల మెరుపు దాడి



**పెనుబల్లి, జూన్ 06, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం గ్రామ శివారులో కోడి పందాలు ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న వియంబంజర ఎస్ఐ వి. వెంకటేష్ తన సిబ్బందితో కోడిపం దాల స్థావరం దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 5350 రూపాయల నగదు, 4 మోటర్ సైకిల్ లను స్వాధీనపరచుకొన్నారు. పరారు అయిన మరికొంత మంది పేకాట రాయుళ్ళ కోసం గాలింపు చేపట్టిన వీ.ఎం. బంజర్ పోలీసులు.పంచనామ నిర్వహించి కెసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్లతో యువత భవిష్యత్తు నిర్వీర్యం

- **డ్రగ్స్ మాఫియా నుండి యువతను కాపాడాలి**
- **యువశక్తిని తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వాలదే**
- **డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.వి.రామిరెడ్డి**





**నెలకొండపల్లి, జూన్ 6 ప్రజా జ్యోతి:** గంజాయి, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్లతో యువత భవిష్యత్తు నిర్వీర్యమై పోతుందని డ్రగ్స్ మాఫియా బారిన పడకుండా యువతను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలే తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ డిమాండ్ చేశారు. డ్రగ్స్ మాఫియా నుండి యువతను రక్షించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గత నెల 30వ తేదీన చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర గురువారం రాత్రి నేలకొండపల్లి మండలంలోని ముఠాపురం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం, ఐద్వా మండల కమిటీ, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్ యాత్ర బృందానికి పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. మోటాపురంలో రాత్రి బస అనంతరం శుక్రవారం రాజేశ్వరపురం, చెన్నారం, మండ్రాజుపల్లి, బోదులబండ, నేలకొండపల్లి, అనాసాగరం, ముజ్జుగూడెం, గువ్వలగూడెం గ్రామాలలో కొనసాగింది. యాత్ర బృందానికి యువతి, యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున ప్రజలు ఎదురేగి హారతులు పట్టి స్వాగతించారు. యువత మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ప్రభుత్వాలు వారికి కల్పించాల్సిన హక్కులు, బాధ్యతలపై యువత చేపట్టే సమరశీల పోరాటాలలో తామంతా సంఘీభావంగా అండగా ఉంటామంటూ నినదించారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ పై కదం తొక్కుతూ, పదం పాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై యువతను చైతన్యవంతం చేస్తూ, యువశక్తిని మేల్కొల్పే స్ఫూర్తి యాత్రకు డివైఎఫ్ఐ శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న యువజన వ్యతిరేక అసమర్ధ విధానాల ఫలితంగానే దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషించాల్సిన యువశక్తి మాదకద్రవ్యాల మత్తులో నిర్వీరమై పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతి యువకులు ఆన్లైన్ బెట్టింగ్ మోసాల బారిన పడకుండా వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యతతో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. ఉన్నత చదువులను అభ్యసించిన వారి చదువులకు తగినట్లుగా పాలక ప్రభుత్వాలు ఉపాధి ఉద్యోగాలు కల్పించకపోవడంతో యువత మద్యం, మాదక ద్రవ్యాలకు బానిసై విలువైన జీవితాలను కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషించే యువత శక్తి సామర్థ్యాలను గుర్తించాలని, వారికి అవసరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నిరుద్యోగ భృతిని తక్షణమే అందించాలని కోరారు. సైకిల్ యాత్రలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కే బషీరుద్దీన్, మద్దాల ప్రభాకర్, నేలకొండపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు రాసాల నవీన్, బొడ్డు మధు, సైకిల్ యాత్ర టీం మేనేజర్ సత్తెనపల్లి నవీన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, సిఐటియు నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, ఇంటూరి అశోక్ మందడపు మురళీకృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, దండా సూర్యనారాయణ, దుగ్గి నరసింహారావు, పెద్దిరాజు నరసయ్య గుగులోతు వీరు, కే.వి చారి, వల్లంచెట్ల భాస్కరరావు, ఏలూరి రామారావు పొట్ల నగేష్, కొలికపొంగు వెంకట నరసయ్య, కొరదల సీతారాములు, అంగడాల వెంకటప్పయ్య, సామల మల్లికార్జునరావు, మారుతి సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీ అంగన్వాడిలో బడిబాట కార్యక్రమం

**కారేపల్లి,జూన్ 06, ప్రజా జ్యోతి:** పిల్లలకు మంచి విద్య,పోషకాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తు మెరుగవుతుందని పిల్లల అభివృద్ధికి మంచి వేదిక అంగన్వాడీ పాఠశాల అని ఉపాధ్యాయురాలు రఘుపతి అన్నారు.శుక్రవారం సింగరేణి మండల కేంద్రంలోని కారేపల్లి టు బీసీ కాలనీ అంగన్వాడి సెంటర్ "అమ్మ మాట అంగన్వాడి బడిబాట" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి,వారి అభివృద్ధికి బాటలు వేయాలని తల్లిదండ్రులకు ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించడం,పోషకాహారం అందించడం,పిల్లల అభివృద్ధికి ఒక మంచి వేదికను కల్పించడం అంగన్వాడి పాఠశాలకే సాధ్యమని అన్నారు.పిల్లలను అంగన్వాడికి పంపించడం ద్వారావారు అక్షరాభ్యాసం,గణితం నేర్చుకుంటారని, వీటితోపాటు ఉపాధ్యాయులు ఇతర నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేస్తారన్నారు.పోషకాహారంతో పాటు వారు ఇతర పిల్లలతో కలిసి పనిచేయడం నేర్చుకుంటారని,సమాజంలో ఒక మంచి పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాధా,ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ బి.రఘుపతి,అంగన్వాడి ఆయమ్మ శోభారాణి, శిరీష, తల్లిదండ్రులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సై పుష్పాల రామారావు కృషితో సోలార్ వీధి దీపాలకు మరమ్మత్తులు

- **కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



**కారేపల్లి,జూన్ 06,ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం ఎర్రబోడు సమీపములోని ఊటవాగు వలస ఆదివాసీ గూడెములో శుక్రవారం సోలార్ వీధి దీపాలకు మరమ్మత్తులు నిర్వహించారు.గత రెండేండ్ల క్రితం అప్పటి కారేపల్లి ఎస్ఐ గా పనిచేసిన పుష్పాల రామారావు చొరవతో ఇల్లందు సింగరేణి జి ఏం.షాలేం రాజు సహకారంతో విద్యుత్ సదుపాయము లేని ఈ గూడెనికి పెద్ద సోలార్ వీధి దీపాలు 80 వేల వ్యయంతో ఏర్పాటు చేసారు.కాగా అవి గత రెండు నెలలుగా వెలగక గ్రామం అంధకారంలో ఉంది.ఇట్టి విషయాన్ని గ్రామస్తులు ప్రస్తుత వైరా ఎస్.ఐగా పనిచేస్తున్న రామారావు దృష్టికి తీసుకుపోవడంతో కొత్త గూడెం సింగరేణి జిఏం షాలేం రాజుతో మాట్లాడి వీధి దీపాలకు కొత్త బాటరీలు, ఎల్ ఈడి బల్బ్లు ఏర్పాటు చేయించి మరమ్మత్తులు చేయించారు. ఆ గ్రామంలో వీధి దీపాల ఏర్పాటుతో వెలుగులు నింపిన ఎస్ఐ రామారావుకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# పిండిప్రోలు గ్రామంలో బడిబాట

- మీ పిల్లలను మా బడికి పంపించండి, విజయబాటలో మేము నడిపిస్తాము
- లక్షలు ఖర్చుపెట్టి ప్రైవేటు పాఠశాలల ముసుగులో పడకండి
- హై స్కూల్ హెచ్ఎం ఎం బి ఎన్ జ్యోతి



**తిరుమలాయపాలెం, జూన్ 6, ప్రజా జ్యోతి :**పల్లెల్లో మొదలైన బడిబాట కార్యక్రమం. వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న బడిబాట కార్యక్రమం జూన్ ఆరో తారీకు నుండి ప్రారంబించవలసి ఉన్నా కానీ గత వారం రోజుల నుండి ఈ బడిబాట కార్యక్రమంలో పిండిప్రోలు హై స్కూలు, ప్రైమరీ స్కూల్ నుండి ముందస్తుగానే మొదలుపెట్టి చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ మీ పిల్లలను మా బడికి పంపించండి అని ప్రతిరోజు ఒక గ్రామంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, అదే క్రమంలో ఈరోజు పిండిప్రోలు గ్రామంలో ఈ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి హై స్కూల్ హెడ్ మాస్టర్ ఎం బి ఎన్ జ్యోతి మాట్లాడుతూ మీ పిల్లలను దయచేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి, ప్రభుత్వం నుండి మీ పిల్లలకి ఇచ్చే రాయితీలను కూడా పొందండి ప్రైవేటు పాఠశాలల వలలో పడి లక్షల రూపాయలు ఖర్చు పెట్టకండి, మీ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలలో అన్నీ ఉచితంగా ఇస్తున్నారు. దానితోపాటు ఉచిత విద్యను కూడా తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం లో కూడా చాలా ప్రతిష్టాత్మకంగా ఇప్పుడు అందిస్తున్నాము. మేము మా పాఠశాలలో మీ పిల్లలను ఎందుకు చేర్పించాలో కూడా కొన్ని విషయాలు మీ ముందు ఉంచుతున్నాము. ఉదాహరణకి 2024, 2025 వ సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పిండిప్రోలు ప్రభుత్వ పాఠశాల నుండి 35 మంది పిల్లలు పరీక్షలు రాయగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 86, 84% రిజల్ట్ ను సాధించారు. పాఠశాలలలో అత్యధికంగా 500 మార్కులు సాధించిన వారు ఎనిమిది మంది పిల్లలు ఉన్నారు, 450 మార్కులకు పైగా ఐదు మంది విద్యార్థులు ,400కు పైగా 15 మంది విద్యార్థిని విద్యార్థులు సాధించి ఉన్నారు. మండలంలో సెకండ్ ర్యాంకుతో కూడా మన ప్రభుత్వ పాఠశాల నుండి సాధించి ఉన్నారు. అయితే ఈ అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు పిల్లలను ప్రైవేటు కాలేజీ వాళ్ళు తమ కాలేజీలో ఇంటర్మీడియట్లో జాయిన్ చేసుకోవడం జరిగింది అయితే వారికి ఫీజు కూడా సంవత్సరానికి రెండున్నర లక్షలు అవుతుందని తెలియజేయడం జరిగింది. వీటితో పాటు ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం వారంలో మూడుసార్లు పౌష్టికాహారం కింద కోడిగుడ్లు వీరికి అందించడం జరుగుతుంది. వీటితోపాటు రాగి జావా ఇవ్వటం జరుగుతుందని, మంచి నాణ్యమైన విద్యను అందించడానికి అన్ని అర్హతలతో కూడినటువంటి ఉత్తమ ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గత సంవత్సరము నుండి ప్రభుత్వ పాఠశాలలో మేమేమి తక్కువ కాదు అంటూ మెరుగైన విద్యను బోధించడం జరుగుతుందని, ప్రతిష్టమైన విద్యతోపాటు యోగా, కరాటే, స్పోకెన్ ఇంగ్లీష్, వీటితోపాటు పిల్లలకు సాయంత్రం వేళలో అదనపు క్లాసులు నిర్వహించడం జరుగుతుంది. వీటితోపాటు మండల స్థాయి గేమ్స్ ని కూడా నిర్వహిస్తూ గతంలో మండల స్థాయికి క్రీడలలో తీసుకెళ్లడం జరిగిందని, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి వారికి కూడా క్రీడలలో పిల్లలకు ఉన్నత స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇంగ్లీష్ పరిజ్ఞానంలో జిల్లా స్థాయి వరకు కూడా మన స్కూల్ నుంచి పిల్లలను తీసుకెళ్లడం జరిగిందని, కూడా ప్రభుత్వ పాఠశాలల యొక్క మెరుగైన విద్యను అందించే తీరు అని మేము సగర్వంగా మీ ముందు చెబుతున్నామని. ఇవి కాకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం స్కూల్ ని చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని. అనుభవం అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయ బృందం మా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నదని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మా ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకమైన విద్యను మేము అందిస్తున్నామని, ప్రతి రోజు కూడా గవర్నమెంట్ పాఠశాలలలో డిజిటల్ క్లాసులు నిర్వహిస్తున్నామని. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించటతోపాటు పాటలు, స్పోకెన్ ఇంగ్లీష్, స్పెషల్ క్లాసులు నిర్వహిస్తూ స్పెషల్, యాక్టివిటీస్, రవాణా సౌకర్యాలు అన్నీ కూడా ఏర్పాట చేయడం జరుగుతుందని , దూర ప్రాంతాల నుంచి వచ్చే పిల్లలకు గతంలో సైకిల్ అందించడం జరిగిందని, మరో విడతగా రోటరీ క్లబ్ వారు అందించుటకు ముందుకు వచ్చారని, నిరంతరం మీ పిల్లల గురించి ఆలోచిస్తూ మెరుగైన విద్యను అందించాలని తపన పడుతున్నామని, దానికనుగుణంగా మీ గ్రామాల నుండి పిల్లలను మా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మెరుగైన విద్యను పొందే లాగా తల్లిదండ్రులు మాకు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ ఎం బి ఎన్ జ్యోతి, బి ఎఫ్ వాలి, పి .లతా కుమారి, ఎస్ సుజాత, లక్ష్మణ్, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ వసంత, లీలమ్మ, కవిత, సైదమ్మ,, ప్రసాద్, ప్రేమ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మఒడి మొదటి బడి అంగన్వాడి



**తిరుమలాయపాలెం, జూన్ 6, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో శుక్రవారం నాడు అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించినారు. అంగన్వాడి సూపర్వైజర్ సావిత్రి పర్యవేక్షణలో అంగన్వాడీ టీచర్లు, కిషోర్ బాలికలు, అంగన్వాడీ పిల్లలు తదితరులు ప్లే కార్డ్స్ పట్టుకొని అంగన్వాడి పాఠశాల ముద్దు! ప్రైవేట్ పాఠశాల వద్దు! అంగన్వాడి బడి ఆటపాటల సిరి! అంగన్వాడి బడి అభివృద్ధికి ఒడి అనే నినాదాలతో జల్లేపల్లి గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించినారు. ఇంటింటికి తిరిగి అంగన్వాడి యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించినారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పాతర్లపాడు క్లస్టర్ సూపర్వైజర్ సావిత్రి, అంగన్వాడీ టీచర్లు మలుసూరమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వింజవంతంగా ముగిసిన విద్యుత్ వినియోగదారులు సదస్సు

- విద్యుత్ అధికారులు వినియోగదారులకు అందుబాటులో ఉండాలి
- టిజిఎన్పిడిసిఎల్ చైర్పర్సన్.ఎన్.వి వేణుగోపాల చారి

**బోనకల్,జూన్06,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు,ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న టిజిఎన్పిడిసిఎల్ చైర్పర్సన్.ఎన్.వి వేణుగోపాల చారి మాట్లాడుతూ రైతుల యొక్క విద్యుత్ సమస్యల గురించి తెలుసుకొని వారికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని కాలిపోయిన ట్రాన్స్ఫర్లు వెంటనే మార్చాలని విద్యుత్ మీటర్లు ఎటువంటి పొరపాట్లు ఉన్న సరి చేయాలని విద్యుత్ బిల్లులు సరి చేయాలని రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలని వారు తెలియజేశారు. రావినూతల,చొప్పకట్లపాలెం గ్రామాల రైతులు తమ పొలాల్లో 11 కె.వి విద్యుత్ లైన్లో సుబాబులు ఉన్నాయని గాలి దుమ్ము వచ్చినప్పుడు విద్యుత్ సరఫరా కి అంతరాయం ఏర్పడుతుందని 11 కెవి లైన్ రోడ్డు పక్కకు మార్చాలని వారు కోరారు దీనిపైస్పందించిన అధికారులు 11 కెవికి ప్రత్యామ్నాయం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ కె.రమేష్, మెంబర్ ఫైనాన్స్ మెంబర్ చరణ్ దాస్,ఇండిపెండెంట్ మెంబర్ ఎం. రామారావు, వైరా డివిజనల్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు,వైరా ఏడిఈ. పి. కిరణ్ కుమార్, వైరా ఏఈ సుందర్ కుమార్,వైరా రూరల్ ఏఈ సాయి కుమార్, బోనకల్ ఏఈ టి.మనోహర్, ఖమ్మం ఎస్ఎఓ శ్రీధర్ కోరారు. ఎస్ఎల్ఐ, ఎల్ఐలు, లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్, అన్ మ్యాన్డ్ లు, ఇఆర్టి గ్రామాల రైతులు పాల్గొన్నారు.







# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి,ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు



**కారేపల్లి,జూన్06,ప్రజా జ్యోతి:**కారు ఆటోట్రాలీ ఢీకొని ఓ మహిళ మృతి చెందగా ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన సింగరేణి మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా మధిరకు చెందిన అద్దంకి సాయి,మేకల సీతమ్మ, మంగమ్మలు ఆటో ట్రాలీలు ఇల్లెందు నుండి కారేపల్లి వైపు వస్తున్నారు.ఉసిరికాయలపల్లి నుండి భాగ్యనగర్ తండాకు చెందిన కారు కోట మైసమ్మ ఆర్చి వద్ద రోడ్డు ఎక్కే క్రమంలో ఆటో ట్రాలీని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో మేకల సీతమ్మ(40) అక్కడికక్కడే మృతి చెందగా అద్దంకి సాయి,మంగమ్మలకు తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రులను కారేపల్లి పోలీసులు, స్థానికులు ఆసుపత్రికి తరలించారు.కారేపల్లి సిఐ తిరుపతిరెడ్డి,ఎస్సై గోపిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి స్వయంగాచెక్కులు పంపిణీ
- కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**స్థానిక రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు గురువా రం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ 42వ డివిజన్ నిజాంపేట్ లో లబ్ది దారు లకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో డివిజన్ ప్రెసిడెం ట్ గౌస్ పాషా, డివిజన్ నాయకులు సమద్, కుమ్మరి నరేష్,రమేష్,సురేష్,రషీద్, పర్వీన్, నసీమ, అమల,భూమిక, పాల్గొన్నారు.

# రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు: చలమాల విఠల్రావు




**పెనుబల్లి, జూన్ 06, (ప్రజాజ్యోతి):** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 8, 9 తారీకుల్లో వి ఎం బంజర్ లోని అరుణోదయ స్కూల్ నందు జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ రాజకీయ శిక్షణ తరగతులు పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా పార్టీ కార్యకర్తలను చైతన్య వంతులను చేయడానికి రెండు రోజుల శిక్షణ తరగతులు జరుగుతున్నాయని వీటిని మండలవాసులు జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి గాయం తిరుపతిరావు, చలమాల నరసింహారావు, చిట్టి మోదుల కృష్ణ, నల్లమల ప్రతాప్, తడికమల్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంబూరి దయాకర్ రెడ్డి, బెల్లం శ్రీనివాస్





**తిరుమలాయపాలెం, జూన్ 6, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రా మంలో శుక్రవారం నా డు జరిగిన తురక వేణు,( కాంగ్రెస్ కార్య కర్త ) వివాహవేడుక కార్యక్రమానికి రాష్ట్రగృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇంచార్జ్ దయాక ర్ రెడ్డి, తిరుమలయ పాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో హాయిగా సుఖంగా ఉండాలని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో పోట్ల కిరణ్ కుమార్, షేక్ కరీం, నల్లబెల్లి లింగన్న, చింతల వెంకన్న, తురక రాజేష్, తురక వేణు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలోకి ప్రవేశించనున్న యువ చైతన్య సైకిల్ యాత్ర

- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న యాత్ర




**బోనకల్, జూన్06, (ప్రజాజ్యోతి) :** డివైఎఫ్ఐ యువజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ .బషీరుద్దీన్, జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా ముత్తారావు, యాత్ర మేనేజర్ సత్తెనపల్లి నరేష్, చింతల రమేష్, బొడ్డు మధు, గడ్డం విజయ్, రావులపాటి నాగరాజు, ఎర్ర సాయి, ఎలిజాల గోపీనాథ్, కురెల్లి రాకేష్, కురెల్లి ధీరజ్ సారధ్యంలో మే నెల 30వ తారీకు ఎర్రుపాలెం మండలం జమలాపురం నుండి మొదలైన యువ చైతన్య సైకిల్ యాత్ర నేడు మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలోకి ప్రవేశించనున్నట్లు నాయకులు తెలిపారు, సైకిల్ యాత్ర ముఖ్య ఉద్దేశం మద్యం, గంజాయి, డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్ మొదలగు చెడు వ్యసనాలకు యువత ఆకర్షితులై, బానిసలై వారి మానసిక, శారీరక ఆరోగ్యాలను పాడు చేసుకోవడమే కాకుండా సమాజంలో చిన్న చూపుకు గురవుతున్న వారిని మేల్కొలిపే విధంగా వారిలో చైతన్యం తీసుకురావడం యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు, చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్న యువతను చైతన్య పరచుటకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రకు యువత నుంచి విశేష ఆదరణ లభిస్తున్నట్లు తెలిపారు, యువ చైతన్య యాత్ర ముష్టికుంట ఉదయం 9 గంటలకు ప్రారంభమై బోనకల్ 10 గంటలకు, రావినూతల 11 గంటలకు, పెద్దబీరవల్లి 12 గంటలకు, గోవిందాపురం (ఎల్) సాయంత్రం 3గంటలకు, లక్ష్మీపురం 4గంటలకు, తూటికుంట్ల 5 గంటలకు ఈ యువ చైతన్య సైకిల్ యాత్ర చేరుకుంటుందని తెలిపారు. ఆయా గ్రామాలకు సైకిల్ యాత్ర వచ్చినప్పుడు ఆ గ్రామ ప్రజాసంఘాలైన డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, సిపిఎం నాయకులు సైకిల్ యాత్ర రథసారథులకు ఘనంగా స్వాగతం పలికాలని మండల నాయకులు పిలుపునిచ్చారు.

# విద్యా కుసుమాలను అభినందించిన ఎమ్మెల్యే రాగమయి

- **ఎన్.ఎం.ఎం.ఎస్ లో ప్రభంజనం సృష్టించిన బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులు.**





**సత్తుపల్లి జూన్06(ప్రజా జ్యోతి)** ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రభంజనం సృష్టించిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 11 మంది విద్యార్థులను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అభినందించారు. గత డిసెంబర్ 10వ తారీఖున నేషనల్ మీన్ కం మెరిట్ స్కాలర్షిప్ లో ఖమ్మంలో పరీక్ష రాయగా సత్తుపల్లి బాలికల పాఠశాల నుంచి 11 మంది ఎంపిక కావడం, జిల్లాలోనే మొదటి స్థానం కైవసం చేసుకోవడంతో వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఇంత మెరిట్ రావటం అభినందనీ యమని వీరికి ప్రతి సంవత్సరం 4వేల రూపాయలు లెక్క 4 సంవత్సరాలు రావడం వలన ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రాబోయే10వ తరగతి పరీక్షలు నీట్, ఐఐటీలో ర్యాంకులు సంపాదించి సత్తుపల్లి ఖ్యాతిని నిలబెట్టాలని సూచించారు. పట్టుదల కృషితో చదివి, సెల్ ఫోన్ కు దూరంగా ఉంటే కచ్చితంగా మీరు అనుకున్న గోల్ సంపాదిస్తారని తెలియజేశారు. సత్తుపల్లి అభివృద్ధికి నేను తోడుంటాను ప్రతి ఒక్కరూ మంచి గోల్ పెట్టుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. మెరిట్ సాధించిన వారిలో కె.ధనవర్ష, ఖాజా అఫ్రిన్, పఠాన్ మాలిహా తబ్సుమ్, కె. ప్రూటీ జస్విత, ఉమాశ్రీ, త్రిశాలిని, కె. యోగితా సాయి లక్ష్మి, ఎండి సన, గగన గీతిక, తనుశ్రీ, నవ్య శ్రీలక్ష్మి విద్య కుసుమాలను ఘనంగా అభినందించి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వర రావు ను పాఠశాలలో ఇంకా మెరుగైన స్థాయికి తీసుకెళ్లాలని కోరారు.

## మిస్టులో ముగిసిన సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల ట్రైనింగ్ ప్రోగ్రాం



**సత్తుపల్లి జూన్6(ప్రజా జ్యోతి).** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న 2,3,4 సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు విజయవాడ వారి ఆధ్వర్యంలో మే26 నుండి జూన్ 6 వరకు 11 రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ శుక్రవారంతో ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నిర్మాణ ప్రక్రియ, బిల్డింగ్ విశ్లేషణ విభాగంలో ఆధునిక టెక్నాలజీ, సాఫ్ట్వేర్ ద్వారా నమూనాలు గీచే విధానాన్ని నేర్పించారని తెలియజేశారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో విద్యార్థుల ప్రతిభ గుర్తించి, అత్యంత ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు ముగ్గురికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, క్యాంటర్ క్యాడ్ మేనేజర్ నాగు, సివిల్ విభాగాధిపతి డాక్టర్ సాయి ఇంద్రసేనారెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకుభూమి పూజలు



**నెలకొండపల్లి, జూన్ 6 ప్రజా జ్యోతి :** తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదలకు సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు నేలకొండపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు మంజూరు చేయడం జరిగింది అందులో భాగంగా మొదటి విడతలో ఇస్లావత్ చందు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇల్లు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి 11 12 13 మంత్రి ఆదేశాలతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు, మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, మంగాపురం తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు, భూక్య సీత నాయక్, గోబ్రియా నాయక్, మామిడి వెంకన్న, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, చిన్న నాయక్, తేజావత్ కోటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ, గ్రామ సెక్రెటరీ, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23 వ డివిజన్ ను సందర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజననాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గురువారం ప్రజలే ముఖ్యమని ప్రజల సమస్యలే నా సమస్యలని అనునిత్యం ప్రజల కోసం పోరాడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు తుమ్మల యుగంధర్ 23 వ డివిజన్ ను సందర్శించి డివిజన్ లో ఉన్నటువంటి సమస్యల ను ఆ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో ఉన్న సమస్యలన్నీ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లో ఉన్న ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు హామీ ఇచ్చిన వెంటనే సంతోషంతో ఆనందించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె . ఖాదర్ బాబా , మొహమ్మద్ అశ్రీఫ్ , డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ మహమూద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపటం నర్సింహారావు , దొడ్డా రామారావు , జి వి వి ఎల్ . నర్సింహారావు , తిరుమలశెట్టి జయ ప్రకాష్, కామా అశోక్, ఎస్.కె . ఖాదర్ బాబా , ఎస్ డి . మెహరాజ్ , జ్యోతి శేఖర్ , దాసరి శివ , జానీ , అదేవిధంగా ముస్తఫా నగర్ మజీద్ కమిటీ సభ్యులు రెహమాన్ , ఇషాక్ , మునీర్ డివిజన్ ప్రజలు కృష్ణారావు , సుబ్బారావు , హకీమ్ ఉన్నారు.



